క్లుప్తంగా

పౌష్టికాహారం అందజేత



వెంకటాపురం(కె): మండల పరిధిలోని బర్లగూడెం పంచాయతీలో శుక్రవారం అంగన్‌వాడీ సెంటర్స్‌లోని గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని సీడీపీఓ శిరీష అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తుండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీలలో అంగన్‌వాడీ సెంటర్లకు స్టాక్‌ను తరలించి అక్కడి బాలింతలకు చిన్నారులకు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పుష్పవతి, స్వరూప, శిరీష తదితరులు ఉన్నారు.

చెరువులో చేప పిల్లలు వదిలిన రైతులు



వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు గ్రామ పంచాయతీలోని చెరువులో శుక్రవారం రైతులు చేప పిల్లలను వదిలారు. మత్స్యశాఖ ద్వారా ప్రభుత్వం అందించిన చేప పిల్లలను చెరువులో వదిలిపెట్టారు.

సమీక్ష సమావేశం



మహదేవపూర్: మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులకు జియో టాగింగ్ పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయతీల తీర్మానంతో నూతన పనులు చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు మండలంలోని అన్నారం గ్రామంలో హరితహారం సంపద వనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయి, ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్, ఏపీఓ రమేష్, ఈసీ మంగీలాల్ పాల్గొన్నారు.

వైద్య విద్యార్థికి చేయూత



మహాముత్తారం: మండల కేంద్రానికి చెందిన తేజ అనే విద్యార్థి ఇటీవల వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. నిరుపేద విద్యార్థి కావడంతో చదువుల నిమిత్తం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం రూ.25వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శాంతకుమార్, మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి, రైతు సమితి మండలాధ్యక్షుడు మార్క రాము, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజు తదితరులు ఉన్నారు.

పరామర్శ

చిట్యాల: మండలంలోని చింతకుంటరామయ్యపల్లి గ్రామానికి చెందిన గోపగాని సతీష్ ఇటీవల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి శుక్రవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

ఏటూరునాగారం: అన్నదాన కార్యక్రమంలో భక్తులు



ఎస్‌ఎస్ తాడ్వాయి: నవతరం యూత్ ఆధ్వర్యంలో..



కాటాపూర్‌లో..



గణపయ్యకు ప్రత్యేక పూజలు



వాజేడు: పూజలు చేస్తున్న మహిళలు

ఏటూరునాగారం: మండలంలోని గణనతి నవరాత్రులు శుక్రవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఆయా మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు నాగేశ్వర్‌రావుశర్మ, సుదర్శన స్వామి, రాధాకృష్ణశర్మ, రాజ్‌కుమార్, శ్రీకాంత్‌లు కుంకుమ అర్చన, దీపోత్సవాలను నిర్వహించారు. అలాగే క్రాస్‌రోడ్డులోని ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద ఆర్‌ఎంఓ సురేష్‌కుమార్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అలాగే సీఎస్‌ఐ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. గుమ్మడి వల్లి నాగశ్రీ రఘు, కోరం రవి, మహేష్, శివ, రంజిత్, మనోజ్, రాజు, మహేష్, పెయ్యాల సమ్మయ్య, వినోద్, మధు, రాము, రమేష్, బాబు, భిక్షపతి, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎస్‌ఎస్ తాడ్వాయి: మండల కేంద్రంలోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేశ్‌ని మండపం వద్ద నవతరం యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గంట మనోజ్‌రెడ్డి, సురోజ్ రెడ్డి, గట్టు వంశీ, పాయం నవీన్, విజయ్, కోట రినిత్‌కుమార్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు. కాగా మండలంలోని కాటాపూర్‌లో వినాయకుని మండపం వద్ద బతుకమ్మ మహిళా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వాజేడు: మండల కేంద్రంలోని వినాయక ఆలయం వద్ద శుక్రవారం రాత్రి మహాలక్ష్మి దేవి అమ్మవారి సామూహిక వ్రతాలను నిర్వహించారు. మండల కేంద్రంలోని నాగారం, జంగాలపల్లి, వాజేడు గ్రామాల నుంచి మహిళలు ఈ సామూహిక వ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఏటూరునాగారం: పూజలు చేస్తున్న భక్తులు



ఏటూరునాగారం: 5వ వార్డులో..



ఏటూరునాగారం: సీఎస్‌ఐ వద్ద..

ఇసుక క్వారీ ఏర్పాటుకు పీసా గ్రామసభ



పీసా గ్రామసభలో మాట్లాడుతున్న ప్రభాకర్

మంగపేట: మండలంలోని రమణక్కపేటలో గోదావరిలో ఇసుక క్వారీ ఏర్పాటు నిర్వహణ అనుమతి కోసం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధిరి పాడి వాసుదేవరెడ్డి అధ్యక్షతన శుక్రవారం పీసా గ్రామ సభ నిర్వహించారు. 2023 మే 26న వాయిదా పడిన కొమరంభీం ఎస్టీ ఇసుకక్వారీ లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం లిమిటెడ్ ఇసుక క్వారీ ఏర్పాటు పీసా గ్రామ సభను ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు నిర్వహించారు. గ్రామంలో 93 మంది ఎస్టీ ఓటర్లు ఉండగా 66 మంది హాజరయ్యారు. గ్రామ సభకు హాజరైన సభ్యులు కొమరంభీం ఇసుక క్వారీ లైబర్ సొసైటీకి ఇసుక క్వారీ నిర్వహణ బాధ్యతుల అప్పగించేందుకు పీసా నిబంధనల మేరకు చేతులు ఎత్తి ఆమోదం తెలిపారు. ఎంపీడీఓ ఆలేటి సుదర్శన్, పీసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, పంచాయతీ సెక్రటరీ రాజు పాల్గొన్నారు.

గ్రామ సభ రద్దు చేయాలని వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మంగపేట: రమణక్కపేట రెవెన్యూ గ్రామంలో ఎస్టీ పట్టాదారులు లేరని గ్రామంలో నిర్వహించబోయే ఇసుక క్వారీ గ్రామ సభను రద్దు చేయాలని కోరుతూ పలువురు గ్రామస్తులు ఎంపీడీఓ ఆలేటి సుదర్శన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఇసుక క్వారీ ఏర్పాటును ఎస్సీ, బీసీ, ఓసీ, మైనారిటీ ప్రజలు 95 శాతం మంది ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని సంబంధిత జిల్లా అధికారులు స్పందించి పీసా గ్రామ సభ అనుమతి, ఇసుక క్వారీ ఏర్పాటును రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు మంచెర్ల మురళి, బట్ట చందర్రావు, గుమ్మళ కోటేశ్వర్‌రావు, మంచాల నరేందర్, సమ్మయ్య, ఇందారపు రమేష్, మంచర్ల నరహరి, సూర్యనారాయణ, మాటూరి నాగేంద్రబాబు, బట్ట వెంకన్న, పొనగంటి సత్యనారాయణ, మాటూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కాటారం: గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బందికి సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను శుక్రవారం ఎంపీడీఓ తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల, అధ్యాపకుల హాజరుపట్టిక, కిచెన్, తరగతి గదులను పరిశీలించారు. విద్యాబోధన, మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థినులను ఎంపీడీఓ అడిగి తెలుసుకున్నారు.

పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలి



గుడిసెవాసులతో మాట్లాడుతున్న సాంబశివ

వాజేడు: పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇంటి స్థలం తప్పనిసరిగా ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. మండల పరిధిలోని మండపాక సమీపంలో గుడిసె వాసుల పోరాట కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలం దక్కే వరకు ప్రభుత్వ భూమిలో వేసిన గుడిసెలను వదిలి పోవద్దన్నారు. పేదోడికి ఇంటి స్థలం ఇవ్వడానికి ప్రభుత్వానికి, నాయకులకు మనస్సు రావడం లేదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు, బూర్జువాలకు కోట్లాది రూపాయల భూములను అప్పనంగా కట్ట బెట్టారన్నారు. పోరాడితేనే తప్ప స్థలాలు దక్కవని తెలిపారు. ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా పోరాటాన్ని అడ్డుకోలేరన్నారు. సీపీఎం దావూద్, వాసు, రఘుపతిరావు, దేవయ్య, దామోదర్, కృష్ణ బాబు ఉన్నారు.

గోల్డ్ రుణాల మాఫీకి కృషి



మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహరావు

ఏటూరునాగారం: ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాలకు చెందిన 2014లో ఏటూరునాగారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్‌లో గోల్డ్ రుణాలను రైతులు తీసుకున్నారని, వారికి ఆ సమయంలో మాఫీ కాలేదని, వాటిని చేయించేందుకు కృషి చేస్తున్నట్లు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు (లక్ష్మణ్‌బాబు) తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గోల్డ్ రుణాలు బ్యాంకుల సంకేతిక లోపం వల్ల అప్పుడు మాఫీ కాలేదని, ఇప్పుడు వాటిని చేయించేందుకు మంత్రులు హరీష్‌రావు, సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావుల సహకారంతో 580 మందికి లబ్ధి చేకూరే విధంగా రూ.3.50కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ రైతుల ఇబ్బందులు తెలపడంతో ఈ సమస్యను మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు లక్ష్మణ్‌బాబు తెలిపారు. అలాగే పార్టీలోకి పోగుల లక్ష్మీనారాయణ, వేణుగోపాల్‌లాహోటి చేరగా వారికి కండువలను కప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీటీసీలు జాడి లక్ష్మీనారాయణ, కోట నర్సింహులు, పార్టీ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సర్దార్‌పాషా, నాయకులు ప్రదీప్‌రావు, నూతి కృష్ణ, మల్లారెడ్డి, నగేష్, సప్పిడి రాంనర్సయ్య, మాదరి రామయ్య, చంద్రబాబు, పల్లా రఘు, ఖాజాపాషా, బట్టు రమేష్, గారె ఆనంద్, ధన్నపునేని కిరణ్, తూరం పద్మ, ముత్తయ్య, అల్లి శ్రీనివాస్, మల్లెల మూర్తి, ముకుందరావు, కుర్మ శ్రీను, ఇట్టం నాగరాజు, జయకృష్ణ పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



ఏటూరునాగారం: నినాదాలు చేస్తున్న జీపీ, వైద్య, సెర్ప్ సిబ్బంది



వాజేడు: చెత్త ఎత్తుతున్న సిబ్బంది



ఏటూరునాగారంలో..



వాజేడు: కాల్వల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్న ప్రజాప్రతినిధులు, సిబ్బంది

వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు గ్రామ పంచాయతీలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పారిశద్ధ్య పనులు చేపట్టారు. గ్రామస్తులతో పాటు ఎంపీపీ శారద చెత్తను ఎత్తడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మొరుమూరు గ్రామ పంచాయతీలో ఉన్న నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేశారు. సైడ్ కాల్వల్లో నిలువ ఉన్న నీటిని తొలగించారు.

ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం: బహిరంగ మల విసర్జన ప్రమాదకరమని గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని 5వార్డులో సబ్‌సెంటర్ ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలోభాగంగా పలురకాల ప్రతిజ్ఞలను ప్రజలు, మహిళలనుతో చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతీ ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వలు లేకుండా చూడాలన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని గ్రామ పంచాయతీల్లోని పరిధిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను చేపట్టారు. చెత్తాచెదారం తొలగించడం, బ్లీచింగ్, క్లోరినేషన్, ఇంటింటాకి వెళ్లి వ్యాధుల నివారణపై చర్యలు తీసుకునే విధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీపీ రవీందర్, వెంకన్న, సెర్ప్ ఏపీఎం పాషా, సీసీలు, వీఓఏలు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రాంనగర్ గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టినట్లు కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలిపారు.

సమ్మె నోటీస్ అందజేత



తహసీల్దార్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న ఆశవర్కర్లు

వాజేడు: మండలంలో పని చేస్తున్నా ఆశ వర్కర్లు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్, వైద్యాధికారి మధుకర్‌లకు సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండీ దావూద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ఈ నెల 25 నుంచి ఆశ వర్కర్లు సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలిపారు. ఆశలకు నెలకు రూ.18 వేలు వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నోటీసు ఇచ్చిన వారిలో దేవి, శాంతకుమారి, పుష్ప, జ్యోతి, సరిత, శివకుమారి, కౌసల్య, సుశీల, మానస, సీపీఎం మండల కార్యదర్శి రఘుపతితో పాటు తదితరులు ఉన్నారు.

చట్టాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్

వెంకటాపురం(కె): ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలపై కుటిల కుతంత్రాలు చేస్తు ఆదివాసీ జీవన విధానాన్ని సంస్కృతిని సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తు ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన హక్కులను కాపాడుతామని చెబుతునే గిరిజనేతరులకు హక్కు కల్పించగానికి కుట్ర చేస్తున్నాయని అన్నారు. ఈ నెల 25న మండల కేంద్రంలో జీఓ నం.3ను చట్టం చేయాలని కోరుతూ చేపట్టిన బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుత్సకృష్ణబాబు, సతీస్, శంకర్, అశోక్, సుహాసిని, స్వరూప, శాంత తదితరులు ఉన్నారు.

చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు

కాటారం: చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అభినవ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం మండల పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎలాంటి క్రిమినల్ కేసుల్లో జోక్యం చేసుకోవద్దని బెదిరింపులు, దాడులను ప్రోత్సహించే వంటి చర్యలకు పూనుకుంటే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించకుండా ప్రజల్లో మమేకమై ప్రశాంతమైన జీవితం గడపాలని సూచించారు. ఎలాంటి చిన్న ఫిర్యాదులు అందిన ఊరుకునేది లేదని తెలిపారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఏటూరునాగారం: గొత్తికోయలతో మల్లారెడ్డి మెడికల్ కళాశాల వైద్యులు



వెంకటాపురం(కె): వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఏటూరునాగారం: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మల్లారెడ్డి కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పరప్ప సంజన్ తెలిపారు. మండలంలోని చింతలమోరి గొత్తికోయగూడెం, మంగపేట మండలంలోని గూడేల్లో హైదరాబాద్ మల్లారెడ్డి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 350 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ తుమ్మ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. డాక్టర్లు శాంతన్, స్వేత, దినేష్‌రెడ్డి, చంద్రశేఖర్, సుషాంత్, 17 మంది జూనియర్ వైద్యులు, ఫార్మాసిస్ట్, స్టాఫ్ పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని కొండాపురం, బోదాపురం, వాడగూడెం గ్రామాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు రక్త నమూనాలను సేకరించి మందులను అందజేశారు. అనంతరం గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

మంగపేట: సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు ప్రజలు ఆరోగ్య జాగ్రతలు తప్పక పాటించాలని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్ కుమార్ అన్నారు. మండలంలోని ఉప్పరకాలనీలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామంలో వైద్య సిబ్బందితో ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్‌ఎం అరుణ, ఆశకార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న సభ్యులు

కన్నాయిగూడెం: సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం నగేష్ ఇటీవల ట్రెయిన్ ప్రమాదంలో ఎడమ కాలు పూర్తిగా కోల్పోయి కుడికాలుకు గాయాలతో హైదారబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. నగేష్ దాతలు సాయం చేయాలని వేడుకోవడంతో ముప్పనపల్లి సహాయ నిధి సభ్యులు స్పందించి రూ.20 వేలను శుక్రవారం నిమ్స్‌కు చేరుకోని బాధితుడికి అందజేశారు. బుద్దె సాయి, నరేందర్, అచ్చ హరీష్ ఉన్నారు.